# ఎగిరిపోయిన పిట్ట

కొమినేని కృష్ణకుమారి

మధ్యాహ్నం పూట తీరిగ్గా కూర్చుని గౌనుమీద పువ్వులు కుడుతున్నాను. ఇంతలో గేటు తీసుకుని సావిత్రి వచ్చింది. చూడగానే నాకు చాలా సంతోషం కలిగింది. "ఏం సావిత్రీ అత్తవారింటి నుండి ఎప్పుడొచ్చావు? మీ వారు, మీ అత్త వారింట్లో అంతా బాగున్నారా?" అని పలకరించాను. "అంతా బాగానే వున్నాము. మీరంతా బాగున్నారా అక్కా" అంది సావిత్రి. "బాగానే వున్నా"మని నా ప్రక్కనున్న కుర్చీ చూపించి కూర్చోమన్నాను. సావిత్రి కూర్చుని నా చేతిలో వున్న గౌను తీసుకుని కుట్టసాగింది.

నేను సావిత్రిని పరీక్షగా చూశాను. మనిషి బాగా నల్లబడి, చిక్కిపోయింది. "ఏమిటలా చిక్కిపోయావు. ఒంట్లో బాగుండటం లేదా?" అన్నాను. "ఏం లేదక్కా బాగానే వున్నాను" అంది సావిత్రి. "కాదులే ఏదో వుంది" అన్నాను నవ్వుతూ.

సావిత్రి ఏమీ లేదంటూ నా నవ్వుకు సిగ్గుపడింది. అది చూసిన నేను "మీ అమ్మకు ఇన్నాళ్ళూ నువ్వు తల్లివి కాలేదని దిగులుండేది. పోనీలే దేవుడు ఇన్నాళ్ళకు కోరిక తీర్చాడు" అన్నాను నవ్వుతూ. సావిత్రి సిగ్గుతో మాట్లాడలేకపోయింది.

ఎండనుపడి వచ్చిందని షర్‌బత్ కలిపి ఇద్దామని లేచి వంటింట్లోకెళ్ళాను.

సావిత్రి తండ్రి రంగయ్య మావారు పనిచేసే నిజాం షుగర్ ఫ్యాక్టరీలోనే ఫోర్‌మన్‌గా పనిచేసేవాడు. అతనికి అయిదుగురు పిల్లలు. ముగ్గురాడ పిల్లలు, ఇద్దరు మొగ పిల్లలు. మిషన్ ప్రమాదంలో రెండు కాళ్ళూ పోవడంతో ఉద్యోగం పోయింది. ఫ్యాక్టరీవాళ్ళు ఇచ్చిన డబ్బుతో పిల్లలందరికీ పెళ్ళిళ్ళు చేసి, ఎవరి సంసారాలు వాళ్ళకేర్పరచి, భార్య శాయమ్మ మురుకులు వండితే నాలుగు రోడ్లు కలిసిన చోట కూర్చుని అవి అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు.

అందరిలోకీ చిన్నది సావిత్రి. ఎనిమిదో క్లాసు వరకూ చదువుకుంది. పదవ తరగతి చదువుకుని వ్యవసాయం చేసుకునే శంకరానికిచ్చి రెండేళ్ళ క్రితం పెళ్ళి చేశారు.

రంగయ్యవాళ్ళు మా కాలనీలోనే రెండుబజార్లవతల వుంటారు. ఫ్యాక్టరీలో పనిచేసేటప్పటి నుంచి మా రెండు కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలుండటంతో రాకపోకలెక్కువగానే వుండేవి. శాయమ్మ ఏ కాస్త కష్టం కలిగినా నాదగ్గరకొచ్చి మనసులోని మాట చెప్పకుని నా ఓదార్పుతో ఉపశమనం పొంది వెళ్ళేది. అలాగే ఆర్థికంగా కూడా ఇబ్బందులొచ్చినప్పుడు మా వద్ద డబ్బు తీసుకుని మళ్ళీ తెచ్చిస్తూవుండేది. చిన్నప్పటి నుండి నా కళ్ళ ముందు పెరిగిన పిల్లవడంతో సావిత్రిని చూస్తే నా సొంత పిల్లలానే అనిపిస్తుంది. అందుకే వచ్చినప్పుడల్లా ఒకటి రెండు రోజులుంచుకుని పంపిస్తాను.

షర్‌బత్ గ్లాసు తెచ్చి సావిత్రికిచ్చి తాగమన్నాను. షర్‌బత్ తాగబుద్ధి కావడం లేదు. తాగనంది సావిత్రి. వేవిళ్ళ మనిషికదా అలాగేవుంటుందని మరీ బలవంతం చెయ్యకుండా ఉదయం టిఫిన్ కోసం చేసిన పులిహోర వుంటే ప్లేట్లో పెట్టి తెచ్చాను. "ఇప్పుడే భోజనం చేసి వచ్చానక్కా. ఇది తినలేను" అంది. "ఏం పరవాలేదు తినగలవులే" అని నేను మరింత బలవంతం చేస్తే "ఇవాళ శుక్రవారం. సంతోషి మాత పూజ చేసుకున్నాను. ఈ పులుపు వస్తువులు తినకూడదు" అంది.

నా ముందు పెరిగిన పిల్ల. అప్పుడే పెద్ద ఆరిందాలా పూజలూ, నోములూ అంటే నాకాశ్చర్యం అనిపించింది. "ఇవన్నీ ఎప్పటి నుండి మొదలుపెట్టావు? ఇంతకీ కొడుకుపుట్టాలనేనా?" అని నేనుకొంటెగా నవ్వుతుంటే సిగ్గుతో రెట్టిస్తూ, సావిత్రి మాట్లాడలేదు.

"నా దగ్గర దాపరికం ఏమిటి చెప్పమం"టూ సావిత్రి ముఖాన్ని నావైపుకు తిప్పుకున్నాను. ఆశ్చర్యం సావిత్రి కళ్ళు వర్షించడానికి సిద్ధంగా నీరు నిండి వున్నై. "ఏమైంది సావిత్రీ ఎందుకలా వున్నావు?" అంటూ దగ్గరకు తీసుకుని అనునయంగా అడిగాను. దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కివెక్కి ఏడవసాగింది. కాసేపటికి దుఃఖం నుండి తేరుకుని "నేనొక విచిత్రమైన సమస్యతో బాధపడుతున్నానక్కా" అంది. నేను ఆశ్చర్యంతో "ఏమిటా సమస్య?" అన్నాను.

"నాకు పెళ్ళయిందనే కాని శారీరకంగా మేము ఇంతవరకూ కలుసుకోలేదు" అంది. "ఎందుకని?" అన్నాను మరింత ఆశ్చర్యంగా. సావిత్రి ఎలా చెప్పాలో తెలియక కొద్దిసేపు తికమకపడింది. తరువాత చెప్పింది.

** ** ** **

పెళ్ళయ్యి కోటి కోర్కెలతో తొలిరేయి అనుభవాన్ని తీయగా వూహించుకుంటూ అదిరే గుండెలతో అడుగు ముందుకు వెయ్యలేక అలాగే తలుపు దగ్గర నిలబడిపోయాను. నాలాగే అతనికీ బిడియంగా వుందేమో చాలాసేపటి వరకూ నన్ను పిలవలేదు. చివరికి ధైర్యం చేసి "సావిత్రీ" అని మెల్లగా పిలిచారు. నేను తలెత్తి అతని వంక చూశాను. "ఇలా వచ్చి కూర్చో" అన్నారు. నేను మంచం మీద అతని ప్రక్కన కూర్చున్నాను.

అతను మళ్ళీ నన్ను "సావిత్రీ" అని పిలిచారు. కాని మాట్లాడలేకపోయారు. చెప్పాలని ఏదో చెప్పలేకపోతున్నారని తెలుసుకుని "ఏమిటో చెప్పండి" అన్నాను. "నేనో సంగతి చెబుతాను. విని అర్థం చేసుకోవాలి" అన్నారు. నేను అలాగేనన్నట్టు తలూపాను.

"ఈ అనుభవాన్ని చవిచూడాలని నీకెంతో కోరికగా వుండివుండొచ్చు. కాని నీ కోరికను నేను తీర్చలేకపోతున్నాను" అన్నారు. అది విన్న నేను చివ్వున తలెత్తి అతని వంక చూశాను ప్రశ్నార్థకంగా.



లిబియాలో భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆంధ్రులు డాక్టర్ దివాకర్ దర్శకత్వంలో 'మ్యూజిమైమ్' ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ అంబాసిడర్ శ్రీ అతుల్ హాజరయ్యారు. నటవర్గాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు

అది గ్రహించిన అతను "నా ఆరోగ్యం బాగోనందున కొంతకాలం ఆగితే బాగుంటుందని" అన్నారు.

"ఆ విషయం మీ పెద్దవాళ్ళకు చెబితే ఈ ఏర్పాట్లు చెయ్యడం జరిగేది కాదుగదా?" అన్నాను.

"పెద్దవాళ్ళకు తెలియడం ఇష్టంలేక నీవు అర్థం చేసుకుంటావన్న నమ్మకంతో ఒప్పుకున్నాను" అన్నారు.

"చూడండి నా జీవితం మీతో ముడిపడింది. కనుక కష్టమైనా, సుఖమైనా మీతోడిదే లోకం నాకు. మీ ఆరోగ్యాన్ని షించిన మహాభాగ్యం మరోటి లేదు. కనుక మీరు నిశ్చింతగా వుండొచ్చు" అన్నాను.

రెండు నెలలు గడిచాయి. ఈ మధ్యకాలంలో అతనితో కలసి నాలుగుసినిమాలు చూడటం, అతని ఆలనా, పాలనా స్వయంగా నేనే చూడ్డంతో అతనంటే సిగ్గూ, బిడియం పోయి స్నేహంతో కూడిన చొరవ ఏర్పడింది.

మొదట్లో అతనికి పురుషత్వం లేదేమోనన్న అనుమానం కలిగింది. రానురాను చొరవ ఏర్పడినాక



కావాలని నేనే అతన్ని రెండు మూడుసార్లు రెచ్చగొట్టాను. అతనికి బలంగా కోరిక కలిగినా బలవంతంగా నిగ్రహించుకుంటున్నట్లు గమనించాను. మనిషిలో శారీరకంగా, మానసికంగా పురుషత్వం సంపూర్ణంగా తొణికిసలాడుతోంది. కాని అతనే కావాలని నాకు దూరంగా వుంటున్నారేమోననిపించింది. అనుమానం నివృత్తి చేసుకోవడం కోసం ఓ రోజు రాత్రి అడిగాను, "మీ ఆరోగ్యం ఎలావుందని?"

ఆ రాత్రి అంతా నిద్రపోయాక నన్ను కూర్చోపెట్టి ఇలా చెప్పారు. అతనికి ఆరు సంవత్సరాలుగా ప్రతిరోజూ కలలో ఓ స్త్రీ వస్తుందట. ఆమెతో సంభోగించడం జరుగుతోందట. అందుకే భయం వేసి పెళ్ళికి వాయిదా వేస్తూ కొంతకాలం గడిపారట. పెద్దవాళ్ళు పెళ్ళి చేసి బాధ్యత తీర్చుకుంటామని మరీ తొందర చేస్తుంటే తప్పనిసరై చేసుకున్నారట.

పెళ్ళయ్యాక మనసునిండా నా రూపం నిండి వుండి వూహలూ, ఆలోచనలూ నా చుట్టూ అల్లుకుని, నేనే తన సర్వస్వం అనుకున్నప్పటికీ కల రాకుండా వుండటం కాని, ఆ స్త్రీతో సంభోగించకుండా వుండడం జరగడం లేదని, అందుకే నన్ను భార్యగా స్వీకరించలేకపోతున్నానని ఎంతగానో బాధపడ్డారు.

"మీరెవరినైనా ప్రేమించారా?" అని అడిగాను.

"లేదు. నేనెవరినీ ప్రేమించలేదు. ఎందుకలా అడిగావు?" అన్నారు ఆశ్చర్యంగా. "మరి మీ కలలోకొచ్చే స్త్రీ ఎవరై వుంటుంది?" అన్నాను. అందుకతను చెప్పిన సమాధానం విని ఈసారి ఆశ్చర్యపోవడం నా వంతయింది.

అతని కలలో కొచ్చే స్త్రీ తలకాయ లేక నగ్నంగా వున్న మొండెం మాత్రమే వస్తుందట. ఆమెతో తెల్లవారేవరకూ సంభోగించడం జరుగుతోందట. నిద్రపోయాక అతనిలో అసలు చలనంవుండదు, గుండెకొట్టుకోవడం తప్పించి. తెల్లవారే వరకూ శవం మాదిరి పడివుంటారు. మధ్యలో తట్టిలేపినా తెలివి రాదు.

అది వినగానే నాకు ఇతను వూరికి దూరంగా వున్న పొలంలో పనిచేస్తారు కనుక ఏ గాలన్నా సోకిందేమో నని అనుమానం వచ్చింది. అదే సంగతి అతనితో అంటే "నేనూ అదే అనుకుంటున్నాను" అన్నారు.


"ఎంతకాలం ఈ రహస్యాన్ని మనలోనే దాచుకుని బాధపడతాం? మీ అమ్మా, నాన్నకు చెబితే ఏదన్నా ఉపాయం ఆలోచిస్తారు కదా?" అన్నాను.

ఇంట్లో మా అత్తా, మామా, బావలూ, తోడికోడళ్ళూ, మా పెద్దాడబడుచును భర్తవదిలేసినందున నలుగురుపిల్లల్తో మా ఇంట్లోనే వుంటోంది. ఇంతమంది వున్న ఇంట్లో ఈ విషయం తెలిస్తే అంతా మమ్మల్ని గేలిచేస్తారని ససేమిరా చెప్పొద్దన్నారు.

అతను నన్ను చూడందే వుండలేనన్నంత ప్రేమ, అనురాగం కురిపిస్తారు. అతను లేనిదే నేనూ జీవించ లేను. మా మధ్య ఏదీ లేదని తెలిసినవాడు మా అమ్మా, నాన్నా అతనితో తెగతెంపులు చేయించి వేరేవాళ్ళకిచ్చి

## ఎర్ర తైలవర్ణ చిత్రం


ఎగిరే విహంగం నా అంతరంగం
పొంగే కడలి తరంగం నా అంతర్మథనం



ఆకలితో ఎండిన నా ఉదరం
ఓ ఎర్ర తైల వర్ణచిత్రం

## యిజానిజాలు

కారు చీకట్లో క్రాంతి కోసం పరితపించే నేను



కనుగొన్నాను ఒక యిజాన్ని - చీకట్లో అగ్గిపెట్టె
వెతికే నిజాన్ని

—డి.ఎల్.ఎన్. శాస్త్రి

పెళ్ళి చేయడానికి సిద్ధపడతారు.అందుకే మా ఇరువురమూ బాగా ఆలోచించుకుని ఓ పేరుగాంచిన భూత వైద్యుడుంటే అతనితో వైద్యం చేయించుకోవాలనుకున్నాము. కాని మా దగ్గర డబ్బు లేదు. ఇంట్లో మా మామగారిదే పెత్తనం. ఏది కావలసినా అంతా ఆయన్నే అడుగుతారు.

అందుకని నా దగ్గరున్న కొత్తచీరలన్నీ ఆయినకాడికి అమ్మేసాను. ఆ డబ్బుతో భూతవైద్యుడి వద్ద వైద్యం చేయించుకున్నారు. అతగాడు మంత్రాలు, తంత్రాలు, తాయెత్తులంటూ నాలుగు నెలలు వైద్యం చేసినా డబ్బు ఖర్చవడం తప్పించి ఫలితం కనిపించలేదు.

మంచి డాక్టరుకు చూపించి నయం చేయించుకోవాలనుకున్నాము. నా మెడలో వున్న బంగారుగొలుసు అమ్మగా మూడు వేలు వచ్చాయి. అదేరకం రోల్డుగోల్డు గొలుసుకు బంగారం నీరుఅద్దించి మెడలో వేసుకుని ఆ డబ్బుతో అతన్ని డాక్టరు దగ్గరకెళ్ళి చూపించుకొమన్నాను. మొత్తం డబ్బు ఖర్చయినా కొంచెం కూడా గుణం కనిపించలేదు.

దానితో అతనికి తన జబ్బు నయం కాదన్న నమ్మకం కలగడంతో నిరాశ, దిగులు, బాధతో కృశించిపోతున్నారు. నేనెన్నివిధాల నచ్చచెప్పి ధైర్యం చెప్పినా అతనికి నమ్మకం కలగడం లేదు.

అతనలా కృశించిపోవడం చూసిన ఇంట్లో అంతా ఆందోళన చెందడం మొదలుపెట్టారు. నెల రోజులుగా మా అత్తగారు పళ్ళూ, పాలూ, టానిక్కులూ వాడి చూసినా ఫలితం కనిపించక పోయేసరికి కొంతకాలం నాకు దూరంగా వుండటం మంచిదని నన్ను ఓ నెల రోజులపాటు పుట్టింట్లో వుండమని పంపించారు. నా సంసారం చక్కబడుతుందన్న ఆశ ఏ కోశానా కనిపించడం లేదు. అందుకే సంతోషీ మాత పూజ విధియుక్తంగా ప్రతి శుక్రవారం చేసుకుంటున్నాను. ఆ దేవి దయతో ఆయన జబ్బు నయమైతే నయమవుతుంది. లేకపోతే అడవిగాచిన వెన్నెలైన నా జీవితానికి ఇంతే ప్రాప్తమని సరిపెట్టుకుంటాను'' అంది సావిత్రి బాధగా.

అది విన్న నాకు అంతులేని ఆశ్చర్యంతోపాటు చిన్న ధర్మసందేహం కూడా కలిగింది. ''సావిత్రీ అతనికి నిద్రపోయాకే కాని కల వచ్చేది, మెలకువతో వున్నంత వరకూ మామూలుగా వుంటాడుకదా? నీతో ఎందుకు దూరంగా వుంటున్నాడు? శారీరకంగా మీ ఇరువురూ కలసిననాడు కల రావడం తగ్గిపోతుందేమో? ఆ విధంగా ఎందుకు పరీక్షించుకోలేకపోయారు?'' అన్నాను.

''లేదక్కా తనకు కల రావడం లేదని గట్టి నిర్ధారణ జరిగాకే నన్ను భార్యగా స్వీకరించాలని నిర్ణయించుకున్నా


## తెలుగులో భారత రాజ్యాంగ శాసనము




మనకోసం మనమే తయారుచేసుకున్న రాజ్యాంగ శాసనము యొక్క గొప్పదనమును, మన హక్కులు, బాధ్యతలు, అందరూ తేలికగా తెలుసుకొనుటకు ఉపకరించే ఒకే ఒక తెలుగు అనువాదము. చదువుకున్నవారు, చదువు లేనివారు, న్యాయవాది, రాజకీయవాది అనే భేదము లేకుండా, అన్ని సందర్భాలలో, అందరికీ ఉపయోగపడే పుస్తకం ఇది!

రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి సభ్యులు, వీరి ఎన్నికలు వీటన్నింటికి ఏర్పరచబడివున్న విధులను తెలియపరుస్తూ, భారత స్వాతంత్ర్య ఫలమును ప్రజలందరూ సమానంగా అనుభవించేందుకు నిర్దేశించబడిన రాజ్యాంగ శాసనానికి తేట తెనుగు అనువాదం!

పార్లమెంట్, శాసన సభల సభ్యులతోబాటు ప్రజలందరి వద్ద తప్పక ఉండవలసిన ఒకేఒకటి చట్టము.

పోస్టు ద్వారా పొందాలనుకుంటే రూ. 3-50 అదనంగా చేర్చి పంపండి.

'బాలాజీ' వారి ప్రచురణ......
భారతీయ శిక్షా చట్టము
వెల: రూ.15-75

BALAJI PUBLICATIONS
103, PYCROFTS ROAD MADRAS-600 014




మద్రాస్ శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు విజేతల సత్కార సభా వేదికపై శ్రీయుతులు టి.ఎస్. పార్థసారధి, ఆరుద్ర, అవార్డు విజేత యు. శ్రీనివాస్ రమేష్ గెల్లి ముఖ్యఅతిథి జయా శ్రీనివాసన్ అవార్డు విజేత టి. సూర్యకుమారి, బెజవాడ గోపాలరెడ్డి, ఎ.ఎస్. రామన్ ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

రట. అందుకే ఇప్పటివరకూ నన్నో స్నేహితురాలుగానే చూస్తున్నారు'' అంది సావిత్రి.

ఇంతలో స్కూల్ నుంచి పిల్లలు బిలబిలమంటూ వచ్చారు. పాలు వేడిచేసి పిల్లలకిచ్చి, నేనూ, సావిత్రీ 'టీ' తాగాము. అమ్మ నా కోసం ఎదురు చూస్తుంటుందని సావిత్రి వెళ్ళిపోయింది.

ఆ రోజంతా సావిత్రిని గురించే ఆలోచిస్తూ వుండి పోయాను. శాయమ్మా, రంగయ్యా సావిత్రికి పెళ్ళెప్పుడవుతుందా అని ఎంతగానో దిగులు చెందేవారు. అలాంటిది పెళ్ళయ్యాక దాని కడుపున ఓ కాయ కాస్తే చూడాలని శాయమ్మెంతో కలవరిస్తోంది. ఇప్పుడు వాళ్ళిద్దరి మధ్యా ఏమీ లేదనితెలిస్తే ఎంతగా బాధ పడుతారు? సావిత్రి జీవితం చక్కబడేదెట్లా అన్నదే నా ఆలోచన.

పిచ్చి పిల్లలు కాకపోతే పెద్దవాళ్ళకు చెప్పకుండా వీళ్ళకై వీళ్ళే వైద్యం చేయించుకోవడం ఏమిటి? బంగారం లాంటి బట్టలూ, గొలుసూ అమ్మి డబ్బంతా పాడుచేశారు. ఈ సమస్య పరిష్కారమై వాళ్ళ జీవితాలు బాగుపడటం ఎలా? సావిత్రికి భర్తంటే ఎంత ప్రేమ, అనురాగం వుంది? అతని తోడిదే లోకమని, అతను లేనిదే జీవితమే లేదని,, ఈ గరళాన్ని ఇంతకాలం గుట్టు తనలోనే ఇముడ్చుకుని ఎంతటి ఓర్పుతో నటించ గలిగింది? మనసులో బాధను తను ముందు వెళ్ళబోసుకుంది. ఎలాగైనా సావిత్రి సమస్యకు పరిష్కారం చూడాలనుకుని రాత్రి పడుకున్నాక శ్రీవారికి చెప్పాను.

అంతా విన్న ఆయన ''అతను ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధపడుతున్నాడు. ధైర్యం చేసి పెద్ద వాళ్ళకు చెప్పి సరయిన వైద్యం చేయించుకోపోతే మానసికంగా మరింత కృంగిపోయే ప్రమాదముంది. మీ బాబాయిని కలిసి ఏం చెయ్యమంటారో అడుగు'' అన్నారు.

అప్పటివరకూ నాకా ఆలోచనే తట్టనందుకు నా మందమతికి నవ్వుకున్నాను.

మా భీమశంకరరావు బాబాయ్ బోధన్‌లో వుంటారు. అడ్వకేటుగా పనిచేస్తారు. పిల్లలు లేనందున నన్ను తమ సొంత పిల్లగానే చూసుకుంటారు. ఈ మధ్య బాబాయ్ పోస్టుద్వారా పుస్తకాలు తెప్పించుకుని ఉచితంగా ప్రజలకు హోమియోపతి వైద్యం చేస్తున్నారు.

ఉదయం పదింటికి భోంచేసి స్కూటరేసుకుని కోర్టుకెళతారు. సాయంత్రం వచ్చేసరికి ఇంటినిండా పేషెంట్సు నిండి వుంటారు. వాళ్ళందరినీ చూసి పంపేసరికి రాత్రి పదయినా తీరికుండదు. బోలెడంత

వడ్డీ వ్యాపారులు, షావుకార్లు, గ్రామ పెద్దల కుటిల రాజకీయాలను
ఎదుర్కొని
సంగ్రామ సింహమై
గ్రామ సింహాల ఆట కట్టించిన
వీర నారి
'ఆపదలో
అనూరాధ'
మీరు మెచ్చే మీకు నచ్చే
సౌజన్యగారి సీరియల్

త్వరలో...త్వరలో...త్వరలో...త్వరలో
Next Best Next Best Next Best

అనుభవం వున్న బాబాయ్ ఈ సమస్యకు ఏదో ఓ పరిష్కారం చూపిస్తారన్న నమ్మకం కలిగింది.

మర్నాడు ఆదివారం కావడంతో ఇంట్లో పని త్వరగా ముగించుకుని బోధన్ వెళ్ళాను. బాబాయ్ ఓ లావుపాటి పుస్తకం పట్టుకు చదువుకుంటున్నారు. పిన్ని నన్ను చూస్తూనే "పిల్లల్ని తీసుకురాకుండా వచ్చావేమిటే అమ్మడూ, ఒంట్లో ఏమన్నా సుస్తీగా వుందా?" అని పలకరించింది.

"నాకేమీ సుస్తీ లేదుగాని ఈమధ్య మీ అల్లుడుగారు చీటికీ మాటికీ చిర్రుబుర్రులాడుతూ ప్రతిదానికీ నా మీద విసుక్కోవడం మొదలుపెట్టారు. అది పోవ డానికి బాబాయేమన్నా మందిస్తారేమోనని వచ్చాను పిన్నీ" అన్నాను నవ్వుతూ.

"ఇంట్లో నాలుగు పనులూ చక్కదిద్దుకోక వెధవ కుట్లూ, అల్లికలూ అని పెట్టుకు కూర్చుంటావు. అతగాడొచ్చేసరికి ఇల్లింత లోతునుంటే విసుక్కోక ఏం చేస్తాడే అమ్మాయ్. నీది మరీ చోద్యం కాని?" అంది పిన్ని బుగ్గలు నొక్కుకుంటూ.

అది విని బాబాయ్ చదివే పుస్తకం మడిచేసి "అమ్మాయ్ పగలంతా కోర్టులో కేసులతో సతమత మౌతానా? ఇంటికొచ్చాక పేషెంట్ల గొడవుంటుందా? ఇక ఏకాస్త తీరిక దొరికినా పిల్లా, జెల్లా లేనందుకు రోజుకొక పిండివంట చేసి తినమనడం, లేకపోతే నా పక్కన కూర్చుని పనికిరాని కబుర్లు చెబుతూ విసిగించ డం చేస్తుంది. మీ పిన్నితో ఈ బాధ పడలేకుండా వున్నాను కాని ఆ కుట్లూ, అల్లికలూ నేర్పి నా జోలికి రాకుండా పుణ్యం కట్టుకోమ్మా" అన్నారు. బాబాయ్ మాటలకు పిన్నీ, నేనూ నవ్వుకున్నాము.

సావిత్రి భర్త విషయం చెప్పాను. "పేషెంటును చూసి పూర్తి వివరాలు తెలుసుకోనిదే నేనేమీ చెప్పలేను" అతన్ని పిలిపించమన్నారు.

సావిత్రికి చెప్పడమేమి, శంకరాన్ని పిలిపించడమేమి చకచకా జరిగిపోయాయి. ఆ సాయంత్రం బాబాయ్ కోర్టు నుండి సరాసరి మా ఇంటికే వచ్చారు. నేను పిల్లలకు చిరుతిండి పెట్టి రామమందిరంలోకెళ్ళి ఆడుకో మని పంపించి శంకరాన్ని బాబాయికి పరిచయం చేశాను. బాబాయ్ శంకరాన్ని మా పడకగదిలోకి తీసు కెళ్ళి తలుపులేశారు. నేనూ, సావిత్రీ తలుపుకు చెవులా నించి కూర్చున్నాము.

"సిగ్గూ, సంకోచం లేకుండా నీకున్న సమస్యను పూర్తిగా నాకు వివరిస్తే తప్పకుండా నయం చెయ్యగలుగు తాను" నమ్మకం కలిగేలా చెప్తున్నాడు బాబాయ్.

అతను "అలాగే"నన్నాడు. "నీ వయసెంత?" అడిగాడు బాబాయ్. "ఇరవై మూడో సంవత్సరం జరుగుతోంది" చెప్పాడతను. "నీకు కల రావడం ఎంత కాలం నుండి జరుగుతోంది?" "ఆరేళ్ళ క్రితం నుండి". "అంటే పదహారేళ్ళ వయసప్పటి నుండీ వస్తోందా?" "అవును". "అంటే అది నీకు తెలిసీ తెలియని వయసు అవునా?" "అవును" "అలాంటి వయసులో వున్నప్పుడు ఏదైనా సంఘటన జరగడం కాని, ఎలాంటి దృశ్యాన్నైనా చూడడం కాని జరిగిందా? బాగా జ్ఞాపకం చేసుకుని చెప్పు" అన్నారుబాబాయ్. అతను రెండు నిమిషాల తరువాత "అవును" అన్నాడు. "ఏమిటది?" "ఓ రోజు మా అన్నయ్యా ఒదినా చాలా దగ్గరగా కూర్చుని సరసమాడుకోవడం చూశాను. అప్పటి నుండి నా మనసులో కలవరం మొదలైంది" "సెక్స్ పుస్తకాలు బాగా చదివేవాడివా?" "అవును" "నువ్వు మొదట చదివిన పుస్తకం పేరేమిటి?" "ఎగిరిపోయిన పిట్ట". "అప్పటి నుండి నీకు స్త్రీతో సౌఖ్యం అనుభవించాలని కోరికగా వుండేదా?" "అవును". "పగలంతా అలా వూహించుకోవడం వల ననే రాత్రి నీకు కల రావడం జరిగింది. ఫలానా స్త్రీతో అని కాకుండా స్త్రీ యొక్క శరీరాన్ని గూర్చే ఆలోచించే వాడివి కనుక కలలో మొండెం రూపం రావడం, ఆ రూపంతో నీవు సంభోగించడం జరిగేది" అన్నాడు బాబాయ్.

"నాకు వయసు పెరిగి తెలివొచ్చాక సెక్స్ పుస్తకాలు చదవడం, పగలు ఆ విధంగా ఆలోచించడం పూర్తిగా మానేశాక కూడా కలలో అలా జరగడం మానలేదు. దయ్యంకాని, భూతంకాని వస్తోందేమోనని నాకు అనుమానంగా వుంది" అన్నాడు శంకరం.

"అది కేవలం నీ అనుమానం మాత్రమే. అలాంటిదేమైనా వుంటే నీవు భూతవైద్యుడితో వైద్యం చేయించుకున్నప్పుడే నీకు కల రాకుండా వుండాల్సింది. కనుక ఇది దయ్యం, భూతం సోకడమనేది కాదు. కేవలం నరాల బలహీనత" అన్నాడు బాబాయ్.

"నాకసలు నయమవుతుందంటారా డాక్టరు గారూ?" నిరాశా, నిస్పృహతో దీనంగా అడుగు తున్నాడు శంకరం. "తప్పకుండాను" అన్నాడు బాబాయ్. "ఎంతకాలం పడుతుందంటారు?" అడి గాడు శంకరం. "నా మీద పూర్తి విశ్వాసంతో నమ్మక ముంచితే రెండు వారాలలో నీకు నయం చెయ్యగలను" నమ్మకంగా చెప్పాడు బాబాయ్. అది విన్న శంకరంతో పాటు నాకు, సావిత్రికి కూడా మనసెంతో తేలికని పించింది.

"ఈ రోజు తేదీ ఎంత?" అడిగాడు బాబాయ్. "15-7-1982" చెప్పాడు శంకరం. "ఈరోజు నుండే నీకు వైద్యం మొదలుపెడతాను. కాని నీవు ఈరాత్రి మా ఇంట్లోనే పడుకోవాలి" అన్నాడు బాబాయ్. "అలాగే" అన్నాడు శంకరం.

తలుపు తెరుచుకుని ఇరువురూ బయటకొచ్చారు. అంతా విన్నా ఏమీ ఎరగనట్టుగా వున్న మా ముఖం చూసిన బాబాయ్, "భయపడవలసిన అవసరం లేదు. నయమవుతుంది. ఈ రాత్రి ఓ డోసిచ్చి ఇంట్లోనే పడుకోబెడతాను. నావెంట తీసుకెళతాను" అన్నారు.

రాత్రిపూట బాబాయి, పిన్ని భోజనం చెయ్యరు. చపాతీ తిని పాలు తాగుతారు. ఈ సమయంలో పిన్నిని ఇబ్బంది పెట్టడం ఎందుకని సావిత్రి అన్నీ అందించగా చకచకా వంట చేసి శంకరానికి భోజనం పెట్టాను. బాబాయ్ స్కూటర్ ఎక్కించుకు తీసుకువెళ్ళారు.

ఉదయం బాబాయ్ కోర్టుకెళుతూ శంకరాన్ని దించి వెళ్ళారు. వెళ్తూ అమ్మాయ్ రాత్రి అతనికి మందు ఓ డోస్ ఇచ్చాను. కొన్ని సంవత్సరాలుగా వస్తున్న కల మాత్రం రాకుండా ప్రశాంతంగా నిద్రపోయాడు" అని చెప్పి వెళ్ళారు.

మధ్యాహ్నం శంకరం ఇంటికెళ్ళిపోయాడు. బాబాయ్ చెప్పిన ప్రకారం పన్నెండవ రోజు వచ్చాడు. 27-7-1982, మరొక మందు ఒక మోతాదులో ఇచ్చారు బాబాయ్. ఈ పన్నెండు రోజులలోను శంక రానికి కల రాలేదు సరికదా, మనిషి కాస్త కోలుకుని ముఖంలో కాంతి చోటుచేసుకుంది.

అలా ఆగస్టు ఒకటిన, మళ్ళీ వారం తర్వాత, మళ్ళీ ఇరవైమూడున మందువేశారు. సెప్టెంబరు నెలాఖరు వరకు వారానికో డోసు చొప్పున వాడుతూ వైద్యం చేశాక శంకరం వ్యాధి పూర్తిగా నయమయిందని బాబాయ్ గ్యారంటీ ఇచ్చారు.

సావిత్రికి శోభనం జరిపించి సంతోషంగా అత్త వారింటికి పంపించాను.

వచ్చేవారం

# యోగి

పెద్ద కథ

రచన:
ఆర్వీ. రమణప్రసాద్



చిలకలూరిపేటలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ నృత్య నాటికలో నర్తకి కె. హిమబిందు